విశాలాంధ్ర కృష్ణా జిల్లా

వేసవి శిక్షణా తరగతులు విజ్ఞాన గనులు

విశాలాంధ్ర-కూచిపూడి: కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో మూడు వారాలకు పైగా నిర్వహించిన వేసవి శిక్షణ తరగతులు విద్యార్థులలో నిబిడీకృతమై ఉన్న తెలివి తేటలకు పదును పెట్టాయని మొవ్వ మండల విద్యాశాఖ అధికారిణి2 కాటూరి శ్రీలక్ష్మి పేర్కొన్నారు. మొవ్వ తృతీయ శ్రేణి శాఖ గ్రంథాలయంలో గత నెల 15వ తారీకు నుంచి నిర్వహించిన వేసవి శిక్షణ తరగతులు ముగింపు సందర్భంగా శుక్రవారం జరిగిన బహుమతి ప్రధానం, ప్రశంసా పత్రాలు అందజేత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ శిక్షణాతరగతుల్లో పాల్గొన్న విద్యార్థులను ఎంఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాలకురాలు తూములూరి కృష్ణకుమారి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పటు పంపిణీ

విశాలాంధ్ర - గుడివాడ : శ్రీ కృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం శాంతి వృద్ధ ఆశ్రమం, కరుణా పీఠం వృద్ధాశ్రమం లోని వృద్ధులకు అన్నదానం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరికుమార్ మాట్లాడుతూ బత్తుల వీరరాఘవమ్మ 3వ వర్ధంతి సందర్భంగా అమె కుమా రులు బత్తుల వెంకటప్రసాద్, సుధాకర్, కంచర్ల సామ్రాజ్యం, సౌజన్యంతో వృద్ధులకు అన్నదానం, దుప్పటుల పంపిణి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గరపు తిరుపతయ్య, నవభారత్ ఖాదీ స్టోర్స్ అధినేత సయ్యద్ గఫార్, కేశంశెట్టి అజయ్‌కుమార్, అత్తులూరి బాలాజీ, నల్లం శ్రీని వాస్, పెదసనగంటి గోపిమాధవ్, దేవి చరిత్రశ్రీ, మోహిత్, అభిరామ్, మానస లక్ష్మి, చరణ్ తేజ, సభ్యులు కంతేటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షాణ తరగతులు

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక రాజేంద్రనగర్‌లోని గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు శుక్రవారంతో ముగిశాయి. గత పదిరోజులుగా పులువురు దేశ నాయకులు, వివిధ పోటీలు, నిర్వహించి పోటీలలో గెలుపొందిన చిన్నారులకు సరోనిదేవి, సాహితి ప్రవంతి నిర్వహకుడు లంకా సురేంద్రలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహురాలు పి.శాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

మొవ్వ మండలంలో కుండపోత వర్షం

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వమండలంలో శుక్రవారం ఉదయం 12గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటలవరకు కురిసిన వర్షంతో ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. కూచిపూడి లో శ్రీ సిద్ధేంద్ర నాట్య కళా పీఠం (బార్లపూడి రోడ్డు) రహదారి, పెదపూడి చెరువు సమీపంలో రహదారి, మొవ్వ తాసిల్దార్ కార్యాలయం రహదారి... ఇలా ఒక్కటేమిటి పలు గ్రామాలలో ప్రధాన రహదారులు చెరువులను తలపింప చేసి అటు పాదచారులను ఇటు వాహనదారులను ఇబ్బందులపాలు చేశాయి. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో ఈ సమస్య ఎప్పటికప్పుడు వరదమయమవుతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల అడప దడప కురుస్తున్న వర్షాలతో ఇటుక రాయి పరిశ్రమ దారులు కుదేలురైనారు. మండలంలోని మంత్రి పాలెం, చినముత్తేవి, యద్దనపూడి, కూచిపూడి, కోసూరు లలో గల పరిశ్రమ దారుల పచ్చిరాయి వర్షానికి పూర్తిగా దెబ్బతిందంటూ వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వారంలో వరి నారుమడులు పోసుకున్న కొంత మంది రైతుల మడులు ఆకస్మిక వర్షంతో విత్తనాలు కొట్టుకుపోయాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఫీల్డ్ ఆఫీసర్‌గా అనిల్ కుమార్ బాధ్యతలు

విశాలాంధ్ర-కూచిపూడి: కూచిపూడి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫీల్డ్ ఆఫీసర్గా అనిల్ కుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఉయ్యూరు లోని మెయిన్ బ్రాంచ్ నుంచి కూచిపూడి ఎస్బిఐ కి బదిలీ కాగా, కూచిపూడి ఎస్బిఐ లో ఫీల్డ్ ఆఫీసర్ గా చేస్తున్న రాఘవేంద్ర రెడ్డి మచిలీపట్నం బ్రాంచ్కి బదిలీ అయ్యారు. ఈ విషయాన్ని కూచిపూడి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఏ. పాలలోచనాచారి వెల్లడించారు.

మండలంలో పర్యావరణ వారోత్సవాలు

విశాలాంధ్ర-పెదపారుపూడి: అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మండలంలోని మహేశ్వరపురం గ్రామంలో స్వచ్ఛ భారత్ సెంటర్లు వారోత్సవాలు ప్రారంభించినట్లు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నత్త స్ఫూర్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఊర చెరువు చుట్టూ, పరిసర ప్రాంతాలలో శుభ్రం చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఏ పీ ఓ మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించాలని, ప్రతి ఇంటి పరిసరాల ప్రాంతాలలో శుభ్రపరుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రంగారావు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ సుధాకర్ రెడ్డి, బి ఎఫ్ టి అశోక్ కుమార్, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

విశాలాంధ్ర-పమిడిముక్కల: గత ఇరవై ఒక్క రోజులుగా శాఖా గ్రంథాలయాలలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో శిబిరాల్లో నిర్వహించిన కథలు చదవటం, డ్రాయింగ్, నృత్యం, వ్యాస రచన, యోగా తదితర అంశాలపై శిక్షణ అనంతరం నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రంధాలయాధికారి షరీఫ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గ్రంథాలయం లో సభ్యులు గా చేరి పుస్తకాలు చదవాలన్నారు. ఈ కార్యక్రమాలు పమిడిముక్కల, మేడూరు, అగినపర్రు, పెనుమత్స, కపిలేశ్వరపురం గ్రంథాలయాలలో ఘనంగా నిర్వహించారు.

ముగిసిన స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు

విశాలాంధ్ర అవనిగడ్డ : రాజశేఖర స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా స్వామి వారికి అభిషేకాలు, హోమక్రతువు అనంతరం గురువారం ప్రత్యేక వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. శుక్రవారం ఉదయం బిందె తీర్థం, బలిహరణ, అభిషేకాలు, వసంతోత్సవం, పూర్ణాహుతి అనంతరం సాయంత్రం ధ్వజ అవరోహన ద్వాదశ ప్రదక్షణ అనంతరం స్వామి వారి పవలింపు సేవా కార్యక్రమాలను ఆలయ అర్చకులు ఘంటశాల రాజశేఖర శర్మ, ఘంటశాల సత్యనారాయణ శర్మల వేదమంత్రోచ్ఛారణల నడుమ నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందచేశారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు (వాసు) స్వయంగా పర్యవేక్షించారు.

ప్రశాంత వాతావరణంలో
ఎన్నికలు నిర్వహించాం: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం: జిల్లాలో ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించడానికి ఎన్నికల అధికారులు, సిబ్బంది టీం స్పిరిట్‌తో పనిచేశారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డీకే బాలాజీ ప్రశంసించారు. శుక్రవారం అభినందన సభ జడ్పీ కన్వెన్షన్ హాల్లో జిల్లా యంత్రాంగం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలలో ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగకుండా, రీపోలింగ్ లేకుండా నిర్వహించేందుకు సహకరించిన అధికారులు, సిబ్బందిని అభినందిస్తున్నట్లు తెలిపారు. వివిధ ఎన్నికల అంశాలకు సంబంధించి ఏర్పాటు చేసిన నోడల్ అధికారుల బృందం ఎంతో చక్కగా పని చేసిందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా శాంతి యుతంగా నిర్వహించుటకు సహకరించిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, వారి పోలీస్ బృందాన్ని కలెక్టర్ అభినందించి ఘనంగా సత్కరించారు. ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడంలో మీడియా చక్కని పాత్ర పోషించిందని కలెక్టర్ ప్రశంసించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణలో శాంతిభద్రతలు పరిరక్షించేందుకు కలెక్టర్ తమ సంపూర్ణ సహకారాన్ని అందించారన్నారు. తొలుత జాయింట్ కలెక్టర్, గన్నవరం రిటర్నింగ్ అధికారి గీతాంజలి శర్మ, మచిలీపట్నం, గుడివాడ, పెనమలూరు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఆర్డీవోలు ఏం. వాణి, పి.పద్మావతి, డి.రాజు, అవనిగడ్డ ఆర్ఓ బాలసుబ్రమణ్యం, పామర్రు ఆర్వో శ్రీదేవి, 16 ఎన్నికల అంశాలపై నోడల్ అధికారులు ఎన్నికల నిర్వహణలో వారి అనుభవాలను సమావేశంలో వివరించారు. అనంతరం ఎన్నికల అధికారులు సిబ్బందిని కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ శాలువ, మేమెంటోలతో సత్కరించారు. ఎన్నికల అధికారులు సిబ్బందికి దిశా నిర్దేశం చేసి, ఎన్నికల ప్రక్రియ విజయవంతం గావించడంలో ప్రధాన పాత్ర పోషించిన కలెక్టర్‌ను ఘనంగా సత్కరించారు. డిఆర్వో కె.చంద్రశేఖరరావు ఎన్నికల నిర్వహణలో అధికారుల, సిబ్బంది పాత్ర, సమస్యలను అధిగమించిన తీరు సోదాహరణంగా వివరించారు. కలెక్టరేట్ ఎన్నికల విభాగం సమన్వయ అధికారి దుర్గా కిషోర్ వందన సమర్పణ చేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీలు జి.వెంకటేశ్వరరావు, ఎస్‌విడి ప్రసాద్, సహాయ రిటర్నింగ్ అధికారులు, ఏఈఆర్‌వోలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎన్డీయే కూటమి దేశ దిశదశ మారుస్తుంది: బాలశౌరి

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్: నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ఏపీ అభివృద్ధికి కట్టు బడి ఉంటుందని, దేశ అభ్యున్నతి తప్పనిసరిగా పనిచేస్తుందని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి స్పష్టం చేశారు. ఢిల్లీ వేదికగా శుక్రవారం జరిగిన ఎన్డీయే సమావేశంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్‌తో కలిసి ఎంపీ బాలశౌరి పాల్గొన్నారు. తొలుత పవన్ కల్యాణ్‌కు పుష్ప గుచ్ఛం ఇచ్చి ఎంపీ బాలశౌరి స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరు కలిసి ఎన్డీయే సమావేశంలో పాల్గొన్నారు. ఈ మీటింగ్ అనంతరం ఎంపీ కార్యాలయం నుంచి ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఎన్డీయే కూటమి ఏర్పాటుతో భారతదేశం అన్నివిధాలుగా అభ్యున్నతి సాధిస్తుందని, ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపేందుకు కూటమి ఎంపీగా అహర్నిశలు కష్టప డతానని ఆయన పేర్కొన్నారు. పోలవరం, మచిలీ పట్నం పోర్టు వంటి ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తయ్యేలా కేంద్రం సహాయసహకారాలు తీసుకుంటామన్నారు. మచిలీపట్నం ఎంపీగా వరుసగా రెండోసారి గెలుపొందిన అనంతరం దాదాపు మూడు నెలల తర్వాత తోటి ఎంపీలను ఇలా కలుసుకోవడం సంతోషంగా ఉందని ఎంపీ బాలశౌరి పేర్కొన్నారు. ఎంపీ బాలశౌరి కలిసిన వారిలో కేంద్ర ఆర్థికశాఖ మాజీ మంత్రి నిర్మాలా సీతారామన్, ప్రస్తుత ఎంపీలు ధర్మేంద్ర ప్రధాన్, ప్రహ్లాద్ జోషి, కిరణ్ రిజుజు, తదితరులు వున్నారు.

కొడాలి నాని ఇంటిపై తెలుగు యువత దాడి

విశాలాంధ్ర - గుడివాడ : మాజీ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. శుక్రవారం రాజేంద్రనగర్‌లోని మాజీ మంత్రి కొడాలి నాని ఇంటి వద్ద ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానంటూ ప్రకటించిన నాని వెంటనే మాట నిలబెట్టుకోవాలంటూ డిమాండ్ చేస్తు తెలుగు యువత రాష్ట్ర నాయకుడు, అమరవతి ఉద్యమనేత పొట్లూరి దర్శిత్ అధ్వర్యంలో నాని ఇంటి వద్ద కొడిగుడ్లు విసిరుతూ ఫ్యాన్ నెలకేసి కొట్టి, దాడి చేయడానికి ప్రయత్నించారు. తెలుగు యువత శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు యువత నాయకులను అడ్డుకుంటున్న సమయంలో పొట్లూరి దర్శిత్ ప్రక నుండి నాని ఇంటి వద్దకు చేరి నాని బయటికి రావాలి అంటు నినాదాలు చేశారు. అన్నతరం పొట్లూరి దర్శిత్ మాట్లాడుతూ గుడివాడలో నానికి కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని, ఇది ట్రైలర్ మాత్రమే, త్వరలోనే సినిమా ఉంటుందన్నారు బొచ్చు పీకుతారా అన్నావ్, వచ్చి మాకు సమాధానం చెప్పాలన్నారు. అధికారం లేకుంటే నీ బతుకు కుక్కలు చింపిన విస్తరేన్నారు. ఎవరోస్తారు రండి అని రెచ్చగొట్టావు, నీ బతుకు చంద్రబాబు అవసరం లేదు, తెలుగు యువత వస్తే, ఇంట్లో దాక్కున్నావ్ అన్నారు. టిడిపిని నామరూపాలు లేకుండా చేస్తానని ప్రగల్భాలు పలికావు, నీవు అన్న మాటాలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అయన వెంట తెలుగుయువత నాయకులు నిమ్మగడ్డ సాయి, పంచకర్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

మంచి పుస్తకం స్నేహితుడితో సమానం

విశాలాంధ్ర-మచిలీపట్నం టౌన్: గత 23 రోజులుగా ఈడేపల్లి శాఖా గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులతో కథల పుస్తకాలు చదివించడమేకాక పిల్లలలో సృజనాత్మకత కలిగించిన వివిధ సేవా సంస్థలు మరియు గ్రంథాలయ పాలకురాలు కోన వెంకటేశ్వరమ్మ అభినందనీయులని డివైఈఓ శేఖర్ సింగ్ కొనియాడారు. శుక్రవారం ఏర్పాటు చేసిన ముగింపు సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మచిలీపట్నం డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీ సర్ శేఖర్ సింగ్ మాట్లా డుతూ మంచి పుస్తకం మంచి స్నేహితుని వంటిది అన్న గాంధీ సూక్తిని గుర్తించుకుని, విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదువుకుని మంచి స్థాయిలో ఎదగాలని సూచించారు. సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఉస్మాన్ భాషా మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో రాణించి ,మంచి సేవా తత్వం అలవర్చుకోవాలన్నారు. ఈడేపల్లి గ్రంథాలయంలో 23 రోజులు ఉచితంగా విద్యార్థులకు బోధన చేసిన ఉపాధ్యాయులను సహాయ ఫౌండేషన్సహకారంతో డివైఈవోచేతుల మీదగా శాలువా మెమెంటోతో సత్కరించారు. విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందచేశారు. వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఎంతో బాధ్యతతో నిర్వహించిన గ్రంథ పాలకురాలు శ్రీమతి కోన వెంకటేశ్వరమ్మను విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సత్కరించారు. తదుపరి విద్యార్థులకు ఐక్యం ఫౌండేషన్ వారు అల్పాహారం, స్వీట్స్ మరియు ఫ్రూటీలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శేఖర్,సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఉస్మాన్ భాష, ఉపాధ్యాయులు, సహాయ ఫౌండేషన్ సభ్యులు, ఐక్యం ఫౌండేషన్ సభ్యులు ,మానవతా స్వచ్ఛంద సంస్థ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విగ్రహాల ముసుగు తొలిగించేదెవరూ ?

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఎన్నికల కోడ్ పేరుతో విగ్రహాలకు ముసుగు వేసి 82 రోజులుగా విగ్రహాలకు ముసుగు వేసి ఉన్నాయి. ఎన్నికల కోడ్ గురువారంతో గడువు తీరిపోగా గురువారం సాయంత్రమే అవనిగడ్డలోని కొన్ని విగ్రహాలకు ఉన్న ముసుగును తొలగించి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. దివంగత ప్రధాని, ముఖ్యమంత్రి విగ్రహాలకు మాత్రం అవనిగడ్డ నడి ఒడ్డున శుక్రవారం సాయంత్రం వరకు ముసుగులు వేసిన అధికారులు కానీ, ఆ యా పార్టీల నాయకులు కానీ తొలగించకపోవడం విశేషం. వంతెన సెంటర్‌లో ఉన్న దివంగత రాజీవ్ గాంధీ విగ్రహానికి వేసిన ముసుగు కానీ, బస్‌స్టాండ్ ఆవరణలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వేసిన ముసుగులు మాత్రం వేసినవి వేసినట్లే ఉన్నాయి. మార్చ్ నెల 16 వ తేదిన ఎన్నికల కోడ్ అమలులోనికి రాగా అధికారులు ఆ నాడు యుద్ధ ప్రాతిపదికన విగ్రహాలకు ముసుగులు వేయడం, శిలఫలకాలు సైతం కనిపించకుండా పేపర్లు అతికించడం వంటి కార్యక్రమాలకు పూనుకున్న అధికారులు ఎన్నికల కోడ్ తొలిగిపోయినప్పటికి విగ్రహాలకు వేసిన ముసుగులు తొలగించకపోవడంలో ఆంతర్యం ఏమిటో తెలియదు. అధికారులకు తోడుగానే ఆ యా పార్టీల నేతలు కూడా విగ్రహాలకు వేసిన ముసుగులు తొలగించాలనే ఆలోచన లేకపోవడం, చేయకపోవడం దురదృష్టకరం.

ఒకటో తరగతిలో చేరటానికి 135 మంది విద్యార్థులు

విశాలాంధ్ర-కూచిపూడి: ఈ విద్యా సంవత్సరంలో జూన్ 12వ తారీకు నుంచి పునః ప్రారంభమయ్యే పాఠశాలలకు అంగన్వాడీల నుంచి ఎంపీ ఎలిమెంటరీపాఠశాలలకు పంపించడానికి కార్యకర్తలు కృషి చేస్తున్నారు. మూడు సెక్టార్లలో 135 మంది అర్హులు కాగా అందులో65 మంది బాలురు 70 మంది బాలికలు ఉన్నట్లు వారు తెలిపారు. మొవ్వ సెక్టార్లో 56 మంది, కూచిపూడి సెక్టార్ లో 49 మంది, నిడుమోలు సెక్టార్లో 30 మంది ఉన్నట్లు సమాచారం.

పారిపాలనపై దృష్టి పెట్టిన ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర - గుడివాడ : నియోజవర్గంలో ఏ ఎమ్మెల్యే ఇప్పటి వరకు సాధించని అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వెనిగండ్ల రాము గుడివాడ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ కార్యాలయాలు, యువతకు క్రీడాల ద్వారా సాధించలను కునే సకారం సాధించేందుకు చేయవలసిన పనుల కోసం తన అనుచర గళమైన మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావుల సహకరంతో కలసి ఎన్‌టిఆర్ స్టేడియం, మున్సిపల్ కార్యాలలను శుక్రవారం సందర్శించారు. తోలుత ఎన్‌టిఆర్ స్టేడియంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం స్టేడియంతో పాటు పట్టణ ప్రజలకు పరిపాలన అందించే పురపాలక సంఘ కార్యాలయాలను ఎమ్మెల్యే హెూదాలో సందర్శించారు. ఈ సందర్భంగా అయన విలేకర్లుతో మాట్లాడుతూ ఎన్‌టిఆర్ స్టేడియంలో జాతీయస్థాయి క్రీడాలను జరిగే విధంగా కృషి చేస్తాన్నారు. పట్టణ ప్రజలకు ఆరోగ్య రక్షణ కోసం పారిశుద్ధ్య మేరుగు దల కోసం, అధికారులు ప్రజలకు జవాబుదారి తనంగా ఉండేల చర్యలు తీసుకుంటమన్నారు. అయన వేంట జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్, డా॥ గోర్జి సత్యనారాయణ. టిడిపి ,జనసేన నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర అవనిగడ్డ : ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు ప్రశాంతంగా ముగిసాయి. పౌర శాఖ గ్రంథాలయ సంచాలకులు వారి ఉత్తర్వుల మేరకు నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతులు శుక్రవారం ప్రశాంతంగా ముగిసాయి. ముగింపు సందర్భంగా ముఖ్య అతిధులుగా ఎం.ఇ.ఒ 2 అన్నపరెడ్డి పిచ్చయ్య, ఎస్.బి.ఐ బ్యాంక్ మేనేజర్ ఎస్ రామకృష్ణ రాజులు పాల్గొని మాట్లాడుతూ గత నెల 15 వ తేది నుండి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతులలో విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహిస్తూ బహుమతులు అందచేయడం శుభ పరిణామం అన్నారు. గ్రంథాలయ అధికారి జె ప్రభుదాసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు కె భవాని, ఎం శేషగిరిరావు, కె అయ్యప్ప, శ్రీకాంత్, కె స్నేహ లతో పాటు పలువురు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరుస్తూ ప్రోత్సహించారు.

సామాజిక చైతన్యం ఆదర్శనీయం

విశాలాంధ్ర-అవనిగడ్డ : సామాజిక చైతన్యం వారిలో ఉన్న చైతన్యానికి ఆదర్శనీయం అని పలువురు పేర్కోంటున్నారు. గ్రామీణ బాల బాలికలకు విద్యతో పాటు సామాజిక దృక్పథం కలిగిస్తున్న రామా సతీష్ ఎడ్యుకేషన్ హౌస్ గత 30 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లోని బాల బాలికలకు విద్యతో పాటు సామాజిక చైతన్యం నింపుతూ బోధన చేస్తున్నారు. అవనిగడ్డ కూతవేటు దూరంలో ఉన్న రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఉపాధ్యాయురాలు 30 సంవత్సరాలుగా గ్రామంలోని బాల బాలికలను ఒక చోటకు చేర్చి 4 వ తరగతి నుండి 8 వ తరగతి వరకు సైన్స్, లెక్కలు, ఇంగ్లీషు, తెలుగు నేర్పుతూ వారికి సమాజం పట్ల,, గ్రామం పట్ల మంచి అవగాహన కల్పిస్తూ ప్రతినిత్యం వారికి నూతన పద్దతుల్లో అభ్యసిస్తూ నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా వారికి విద్యతో పాటు మంచి క్రమశిక్షణ, త్రతతగామం పట్ల గ్రామాభివృద్ధిలో వారి పాత్ర పట్ల అవగాహన కల్పించడంలో వారికి వారే సాటి అని చెప్పవచ్చు, జానపద గేయాలు, ఆటపాటలు, ప్రతిరోజు నేర్పించడం, నేటి విద్యార్థులు మరచిపోయిన వేమన శతకం, జాతియ దృక్పధం కల్పించడంలో వీరి పాత్ర మరువ లేనిది. సామూహిక సరస్వతి దేవి పూజ, వారు నేర్చుకున్న చదువు తమ తల్లిదండ్రులు, గ్రామ పెద్దల సమక్షంలో పలు అంశాలపై ప్రసంగించడం, వారు నేర్చిన ఆట పాటలను ప్రదర్శించడం విశేషం. వీరి కృషి మంచి ఫలితాలను ఇవ్వాలని కోరుకుందాం

నాదెండ్ల మనోహర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-అవనిగడ్డ : జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల సంఘ చైర్మన్, తెనాలి అసెంబ్లీ శాసనసభ్యులు నాదెండ్ల మనోహర్‌ను ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందించారు. తెనాలి నియోజకవర్గం నుండి జనసేన పార్టీ శాసనసభ్యునిగా అత్యధిక మెజారిటీతో గెలిచిన ఆయన్ను తెనాలి లోని మనోహర్ కార్యాలయంలో శుక్రవారం దుశ్శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా రాయపూడి మాట్లాడుతూ జనసేన పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు అండగా ఉండి పార్టీని ముందుకు నడిపించిన ప్రధాన వ్యక్తులలో మనోహర్ ఒకరని, అధికార పక్ష నేతలతో పాటు మరికొంత మంది వ్యక్తిగతంగా విమర్శలు చేసిన చిరునవ్వుతో వాటిని స్వీకరించి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలు తూచా తప్పకుండా పాటిస్తూ జనసైనికులను, వీరమహిళలను ముందుకు నడిపించి నేడు రాష్ట్రంలో 21 అసెంబ్లీ స్థానాలు పోటీ చేసి రెండు ఎం.పి స్థానాలు పోటీ చేసి 21కి 21, రెండు కు రెండు విజయం సాధించే విషయంలో నాదెళ్ళ మనోహర్ ఎంతో కీలకంగా వ్యవహరించి విజయానికి దోహదపడ్డారన్నారు. ఇటువంటి మంచి వ్యక్తి భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరి పవన్ కళ్యాణ్‌కు అండగా ఉంటూ పార్టీని ముందుకు నడిపించాలని రాయపూడి కోరారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మనోహర్ తెనాలి నియోజకవర్గానికి ఎం.ఎల్.ఎగా అత్యధిక మేజారిటీతో గెలుపొందారన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ పట్టణ ఉపాధ్యక్షులు ఆళ్ళమళ్ళ చందుబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి అన్నపరెడ్డి ఏసుబాబు, కృష్ణలతో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

మండలికి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-అవనిగడ్డ : నియోజకవర్గంలోని పలువురు మండలి బుద్ధప్రసాద్‌ను అభినందిస్తున్నారు.

కూటమి జనసేన అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్ అవనిగడ్డ నియోజకవర్గం నుండి 4వ సారి భారీ మేజారిటీతో గెలుపొందగా శుక్రవారం ఆయన స్వగృహానికి కూటమి నేతలు భారీగా తరలివచ్చి మండలికి స్వీట్లు తినిపించి ఘనంగా సత్కరిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ ఓంకార్ నాగభూషణం, సనకా నాగ మునేశ్వరరావులతో పాటు పెద్ద ఎత్తున బిజెపి, జనసేన,టిడిపి నేతలు మండలిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. దివి జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా మిత్రులు మండలి బుద్ధప్రసాద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువా, పూల బోకేతో ఘనంగా సత్కరించారు. కృష్ణాజిల్లా ఎన్.జి.ఓస్ ఉపాధ్యక్షులు బండ్రెడ్డి రాజేంద్ర ఆధ్వర్యంలో అవనిగడ్డ దివి యూనిట్ ఎన్.జి.ఓ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు మండలిని కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దివి యూనిట్ అధ్యక్షులు ఎస్ సురేష్, కార్యదర్శి పద్మ, కోసాధికారి వెంకటేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు వెంకటస్వామి, అనురాధ, శేషగిరి, నాగమణి, చిల్లా అమరావతి సుబ్రహ్మణం, బాల,ఎస్ మస్తాన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పోలీసులు

విశాలాంధ్ర -పమిడిముక్కల: పామర్రు నియోజకవర్గ ఎమ్మెల్యే వర్ల కుమార రాజా ని నియోజకవర్గ ఠాణా పోలీసులు మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. శుక్రవారం పామర్రులో ఎమ్మెల్యే కార్యాలయంలో గుడివాడ డీఎస్పీ శ్రీకాంత్ ఆధ్వర్యంలో పామర్రు సి.ఐ.వి.సుభాకర్, పమిడిముక్కల సి.ఐ.యం.కిషోర్ బాబు సిబ్బంది ఎమ్మెల్యే వర్ల కుమార రాజా ని కలిసి పుష్పగుచ్ఛాలు అందచేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్ల మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో శాంతి భద్రతలు భంగం లేకుండా సామాన్య ప్రజలు కు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు కె.శ్రీనివాస్(పమిడిముక్కల),పి. ప్రవీణ్ రెడ్డి (పామర్రు), టి.శ్రీనివాస రావు (కూచిపూడి), విశ్వనాథం (తోట్లవల్లూరు), పి. రాజు(పెదపారుపూడి) పాల్గొన్నారు.

10న వీకేఆర్‌లో కోదండరామయ్య విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-గన్నవరం: వీకేఆర్ కళాశాల వ్యవస్థాపకులు కోదండరామయ్య విగ్రహం ఈ నెల 10న వికెఆర్ కళాశాలలో అవిష్కరిస్తున్నామని కళాశాల కమిటీ ప్రెసిడెంట్ మోటామర్తి వెంకట్ తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం అభివృద్ధికి చదువు ముఖ్యమని గ్రామీణ ప్రాంతం అయిన బుద్దవరం గ్రామంలో 1959లో ప్రైవేట్ కళాశాలగా స్థాపించారని తరువాత ఎయిడెడ్ కళాశాలగా మార్పుచెందిందన్నారు. ఈ నెల 10 వ తరీఖున కోదండరామయ్యా పుట్టిన రోజు సందర్భంగా కళాశాల ఆవరణంలో విగ్రహం అవిష్కరిస్టునమని అన్నారు. కోదండరామయ్యా పేరుమీద ట్రస్ట్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. హై దరబాద్, విశాఖపట్నం, విజయవాడలో పేద ప్రజలకు అందుబాటులో అతి తక్కువ ధరకే బ్లడ్ బ్యాంకు ద్వారా బ్లడ్ అధిస్తున్నామని అన్నారు. ఈ విగ్రహ ఆవిష్కరణకు కళాశాల పూర్వవిద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వెంకట్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి శ్రీనివాసరావు, పూర్వవిద్యార్థి, డీఎస్పీ నాదెండ్ల మురళి కృష్ణ పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యలు పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - జగ్గయ్యపేట : అంగన్వాడీలకు ఎటువంటి సమస్యలు ఎదురైనా వెంటనే పరిష్కరిస్తానని నూతనంగా ఎన్నికైన జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు.సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎన్నికైన తాతయ్యకు శుభాకాంక్షలు తెలిపేందుకు గురువారం నియోజకవర్గంలోని అంగన్వాడీలు ఆయన స్వగృహానికి వచ్చారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ మీరందరూ నా అక్కాచెల్లెళ్లతో సమానమని, మీకు ఏ సమస్య వచ్చినా నాకు తెలియజేస్తే వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అంగన్వాడీ సమస్యలను స్వయంగా ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు వేడుకలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు శాఖా గ్రంథాలయంలో గత కొన్ని రోజుల నుండి గ్రంథాలయ అధికారిణి టి. వాణి ఆధ్వర్యంలో జరిగిన వేసవి విజ్ఞాన శిబిరం శుక్రవారం ముగిసింది. గంథాలయ సంస్థ, గుడ్లవల్లేరు అభివృద్ధి కమిటీ వారిచే శ్రీమతి తితలీ దేవి విద్యార్థులకు నేర్పించిన నీతి కథలు, దేశభక్తి గేయాలు, జానపద గేయాలు విద్యార్థులు అందరికీ పాడి వినిపించారు. ఈ ముగింపు కార్యక్రమానికి గుడ్లవల్లేరు గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎ. జె. ఎల్. నరసింహారావు, గుడ్లవల్లేరు గ్రామ పంచాయితీ శానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్. వాణి కుమార్ ముఖ్య అతిధిగా విచ్చేసి ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ వేసవి శిబిరంలో జరిగిన అనేక అంశాలలో, నిర్వహించిన పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులకు వీరి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులు విద్యార్థులకు కొన్ని సలహాలు, సూచనలు అందించారు. సెల్ ఫోన్ కి అలవాటు పడకుండా పిల్లలు అందరూ పుస్తక బాట పట్టాలని, గురువులను, తల్లిదండ్రులను, పెద్దలను గౌరీవించాలని అన్నారు. అలాగే ప్రతి విద్యార్థి సంవత్సరానికి 2 మొక్కలు నాటాలని మరియు వాటి పూర్తి సంరక్షణ బాధ్యతను వారే స్వయంగా నిర్వహించాలని సూచించారు.

కోడ్ ముగిసినా తొలగని నేతల ముసుగులు

విశాలాంధ్ర-కూచిపూడి: ఈనెల ఆరవ తారీకు తో ఎన్నికల నియమావళి ముగిసి 24 గంటలు దాటినాప్రజా ప్రతినిధుల విగ్రహాల ముసుగులు మాత్రం శుక్రవారం సాయంత్రానికి కూడా పంచాయతీ సిబ్బంది తొలగించలేదు. దీంతో పలువురు పంచాయతీ అధికారుల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా దుయ్యబడుతున్నారు. వ్యాపార కేంద్రమైన కూచిపూడి సెంటర్లో నడిబొడ్డున గల దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మార్చి నెలలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన గంటకేవేసిన ముసుగు తొలగించలేదు. అదేవిధంగా ఇదే పరిస్థితి మొవ్వ లోకూడా కనబడింది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్టీ రామారావు విగ్రహానికి తొలగిన ముసుగు మరొక మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం మాత్రం శుక్రవారం సాయంత్రానికి కూడా ముసుగు తోనే ప్రత్యక్షమైంది. దీనితో వైయస్సార్సీపిపార్టీ నేతలు పంచాయతీ అధికారుల తీరుతెన్నులనుతీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అలాగే మొవ్వ మండలంలో పలు గ్రామాలలో పరిస్థితి ఇదే విధంగా కొనసాగింది. ఎన్నికల నియమావళి తొలగిన సంగతి పంచాయతీ అధికారులకు తెలుసో ?తెలియదో ?అని పలువురు వ్యంగవిమర్శలు చేస్తున్నారు.

సమ్మర్ క్యాంప్‌లో బహుమతులు అందజేత

విశాలాంధ్ర-కంచికచర్ల: శాఖా గ్రంథాలయంలో శుక్రవారం సమ్మర్ క్యాంప్ ముగింపు సభ జరిగింది. కంచికచర్ల మండల విద్యా శాఖాధికారి భూక్య బాలాజీ నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. అల్లూరు హై స్కూల్ ఇంగ్లీష్ మాస్టర్ రవిబాబు, ఎమ్.కనకారావు గౌరవ అతిథిగా విచ్చేశారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఏ.కనకారాజు,సహిత విద్య టీచర్ ఎమ్.నాగమణి, రిటైర్ లైబ్రేరియన్ రంగిశెట్టి వెంకటేశ్వర్లు,డాన్స్ మాస్టర్ బి.రాహుల్,యోగా మాస్టర్ మాణిక్యాల రావు, డ్రాయింగ్ మాస్టర్ ఎమ్.సర్వేశ్వర రావు వేదికని అలంకరించారు. సభ కార్యక్రమానికి మందు ముఖ్య అతిథి గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యను ఎవరు దోచుకోలేరు అని శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానంకు ఎదగాలని ఆకాంక్షించారు. క్రాఫ్ట్,యోగా,డ్రాయింగ్,డాన్స్,పాటల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

ఆలయ భూములకు కౌలు వేలం

విశాలాంధ్ర- నందిగామ: మండలంలోని పలు దేవాలయాల భూములకు టెండర్ కం కౌలు బహిరంగ వేలం పాట కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయాల గ్రూప్ ఈఓ గంగాధర్ తెలిపారు. పంచాయతీ పరిధిలోని నీలకంఠేశ్వర స్వామి ఆలయానికి చెందిన 12.60ఎకరాలు, చెన్నకేశవ స్వామి ఆలయానికి చెందిన 14.22ఎకరాలు, సీతారామ స్వామి ఆలయానికి చెందిన 14.13 ఎకరాల భూమికి చెరువుకొమ్ము పాలెం పంచాయతీ సత్రం ఆవరణలో ఈనెల 10వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు భూములకు టెండర్, కౌలు వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో గంగాధర తెలిపారు, రాఘవాపురం రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 11వ తేదీ ఉదయం 10 గంటలకు స్వామివారికి చెందిన 12.76 ఎకరాల భూములకు కవులు బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఈవో గంగాధర్ తెలిపారు. 12వ తేదీన తేదీ ఉదయం 10 గంటలకు నందిగామ రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి చెందిన య25.53 సెంట్లు భూములకు, అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు అంబారుపేట మునేటి తీరాన గల ఓంకారేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం లో స్వామివారికి చెందిన య6.97 సెంట్ల భూములకు కౌలు బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు, దేవాదాయ శాఖ నిబంధన లకు అనుగుణంగా ఆయా గ్రామాల ఆలయాల్లో జరిగే భూముల కౌలు బహిరంగ వేలం పాటలో ఆసక్తి గల రైతులు పాల్గొనాలని తెలిపారు.

మూగ జీవులపై ప్రేమ ఉండాలి

విశాలాంధ్ర-విజయ వాడ (వన్‌టౌన్): మూగ జీవుల పట్ల ప్రత్యేక ప్రేమ కలిగి ఉండాలిన జిల్లా లయన్స్ అంబాసిడర్ డాక్టర్ వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. శుక్రవారం ఐ.నాగేశ్వరరావు దాతృత్వంతో భవానీపురంలోని జీవ కారుణ్య కేంద్రానికి రెండు బస్తాల బియ్యం, కుక్కల తినే బిస్కట్‌లు అందించారు. ఈ సందర్భంగా గుప్తా మాట్లాడుతూ మండుతున్న ఎండలకు తాళలేక తాగే నీటి కోసం మనుషులే అపుడప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారని అన్నారు. అలాంటి మూగజీవులకు ఆహారం, మంచీనీరు అందించాలని కోరారు. మనుషులు మూగ జీవుల పై ప్రత్యేక ప్రేమ చూపాలని, దీంతో భగవంతుని అనుగ్రహాన్ని పొందేలా చేస్తుందన్నారు. ఈ కారుణ్యసంస్థ మూగ జీవులకు అందిస్తున్న వైద్య సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కే.రామలింగేశ్వరరావు, కోశాధికారి కే.రామకృష్ణ, కొత్తమాసు రాంకుమార్, డాక్టర్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఐసీసీతో నాలుగేళ్లు భాగస్వామం పునరుద్ధరించిన సీగ్రామ్

విశాలాంధ్ర విజయవాడ లబ్బీపేట : సీగ్రామ్ రాయల్ స్టాగ్ మరొక నాలుగేళ్ల కోసం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)తో తన సంబంధాన్ని విస్తరించిందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ తో క్రీడల అంతర్జాతీయ అభిమానుల వర్గంతో బ్రాండ్ కు గల నిబద్ధతను శక్తివంతం చేసింది. 2027 చివరి వరకు కొనసాగే ఈ భాగస్వామం వెస్ట్ ఇండీస్ యుఎస్ఏలో జరిగే ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ తో అధికారిక మద్దతుదారుగా రాయల్ స్టాగ్ హెూదాను విస్తరించిందన్నారు. బ్రాండ్ 2018 నుండి 2023 మధ్య ఐసీసీతో విజయవంతమైన అయిదేళ్ల భాగస్వామ్యం తరువాత ఈ విస్తరణ జరిగిందన్నారు. క్రికెట్ ఎల్లప్పుడూ రాయల్ స్టాగ్ కోసం కీలకమైన వినియోగదారులు నిమగ్నమవడానికి ఐసీసీతో బ్రాండ్ తో ప్రపంచ ఉత్తమమైన క్రికెటర్స్ రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్య కుమార్ యాదవ్ లతో నిరంతర సంబంధానికి మూలస్థంభంగా నిలిచిందన్నారు. ఐసీసీతో బ్రాండ్ సంబంధంపై, కార్తీక్ మోహీంద్ర, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, పెర్నాడ్ రికార్డ్ ఇండియా మాట్లాడుతూ రాయల్ స్టాగ్ ఎల్లప్పుడూ తన బ్రాండ్ సిద్ధాంతం 'లివ్ ఇట్ లార్జ్' సిద్ధాంతాన్ని అనుసరించిందన్నారు. ఐసీసీతో మా ఆనందకరమైన భాగస్వామాన్ని పునరుద్ధరించడానికి మేము సంతోషిస్తున్నాం ఎందుకంటే ప్రతి చోట క్రికెట్ ప్రేమికులకు 'లివ్ ఇట్ లార్జ్' అనుభవాన్ని అందచేయడాన్ని కొనసాగించడానికి బ్రాండ్ కు వీలు కల్పించిందన్నారు. అనంతరం ఐసీసీ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్, అనురాగ్ దహియా మాట్లాడుతూ ఐసీసీ మరొక నాలుగేళ్ల వరకు రాయల్ స్టాగ్ తో తన భాగస్వామాన్ని విస్తరించడానికి ఆనందిస్తోందన్నారు.

నూతన ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా సేవలందిద్దాం: కలెక్టర్

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : నూతన ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించి జిల్లాకు మరింత పన్నె తెచ్చేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. ఏపీఎన్జీవో అసోసియేషన్ నగర శాఖలో ఖాళీ అయినా పదవులకు కో ఆప్షన్ పద్ధతిలో ఎన్నికైన నగర శాఖ అధ్యక్షులు సివిఆర్ ప్రసాద్, సహా అధ్యక్షులు బి.రాజశేఖర్, ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, కార్యదర్శి షేక్ నజీరుద్దీన్, కోశాధికారి డిఎస్.ఎన్ శ్రీనివాస్ సంఘ నాయకులతో కలిసి శుక్రవారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కార్యవర్గ సభ్యులని అభినందించి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల నిర్వహించిన సాధారణ ఎన్నికలు అత్యంత పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడంలో ఉద్యోగుల సహకారం ఎంతో ఉందన్నారు. ఎన్నికల అనంతరం ఏర్పడనున్న నూతన ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు ఉద్యోగులు బాధ్యతయుతమైన పారదర్శకతతో కూడిన సేవలను అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేసి జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచడంలో ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో ఏపీఎన్జీవో అసోసియేషన్ జిల్లా మాజీ కార్యదర్శి ఎండి.ఇక్బాల్, సహా అధ్యక్షులు పీవి రమేష్, కోశాధికారి బి.సతీష్ కుమార్,నగర శాఖ కార్యదర్శి వివి.ప్రసాద్,ఉపాధ్యక్షులు బి.మధుసూధనరావు,మహిళా కార్యవర్గ సభ్యులు కె.శివలీల,బి.విజయశ్రీ,ఎండి. ఖాసీం సాహెబ్ తదితరులు ఉన్నారు.

అమరావతికి పటిష్ట చట్టం తీసుకురావాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : భవిష్యత్తులో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా అమరావతికి ఎటువంటి హాని జరగకుండా పటిష్టంగా రక్షణ కల్పించేలా రాష్ట్రపతి ఆమోదించిన ఒక చట్టాన్ని తీసుకురావాలని కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబును కోరుతున్నామని అమరావతి జేఏసీ నాయకులు పోతుల బాలకోటయ్య, కొమ్మినేని వరలక్ష్మి అన్నారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో బాలకోటయ్య మాట్లాడుతూ గత ఐదేళ్లుగా రాష్ట్రంలో జరిగిన అరాచకాలు భూకబ్జాలు వెనుకబడిన వర్గాలపై దాడులుపై ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి దళితుడిని ఆ శాఖకు మంత్రిగా నియమించి విచారణ సంస్థలతో బాధ్యులైన అధికారులు మంత్రులపై న్యాయ విచారణ చేయించి వారిని కఠినంగా శిక్షించాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడబోయే ప్రభుత్వం సామాజిక సమన్యాయ పాలన కొనసాగిస్తారని ఆశిస్తున్నామన్నారు. వైసీపీ కోట గోడలు తునాతునకలు అయ్యాయన్నారు. రాష్ట్రంలో కూటమికి వచ్చిన విజయాన్ని సునామి, తుఫాను అని అనటం కంటే, ఓటర్ల ఊచకోత అనటం సబబేమో అన్నారు. ఈ విజయంలో అమరావతి ఉద్యమంతో పాటు దళిత మహోద్యమ ఉద్యమం పూలదండలో దారంలా దాగుందన్నారు. కొత్త ప్రభుత్వాన్ని మూడు వరాలు కోరుకుంటున్నట్లు అవి1. రాజధాని అమరావతి నిర్మాణం, అభివృద్ధి, రక్షణ 2. ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలనపై ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు, దాని ద్వారా సమగ్ర న్యాయ విచారణ 2. ఖచ్చితమైన, నిజాయితీతో కూడిన సామాజిక న్యాయ సుపరిపాలన కావాలన్నారు. కేంద్రంలో కూడా చంద్రబాబు కీలక శక్తిగా మారారని, కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో అభివృద్ధి లేని రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలని కోరారు. జెఏసి మహిళా నాయకురాలు వరలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయారు తెలియని స్థితిలో మాజీ ముఖ్యమంత్రి ఉన్నారని అన్నారు. మూడు రాజధానుల అజెండాతో వైకాపా ఎన్నికలకు వెళ్తే కూటమి అమరావతి ఏకైక రాజధాని అజెండాతో వెళ్లారన్నారు. రాష్ట్రం మొత్తం కూటమికే జై కొట్టారన్నారు. కొత్త ప్రభుత్వం అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెల్లి సంక్షేమ సంఘం నాయకులు శిరంశెట్టి నాగేంద్రరావు పాల్గొన్నారు.

అంగన్వాడి సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : మండలంలోని అంగన్వాడీ సిబ్బంది అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్యను శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీరందరూ నా అక్కాచెల్లెళ్లతో సమానం. మీకు ఏ సమస్య వచ్చినా నాకు తెలియజేయండి అన్నారు. అంగన్వాడీ సమస్యలను స్వయంగా ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల నిర్లక్ష్యానికి జగన్‌కు తగిన ఫలితం

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ ఓట్లతో అధికారంలోకి వచ్చిన వైకాపా, వారిపైనే అరాచకాలకు పాల్పడిందని అందుకే తగిన రీతిలో బుద్ధి చెప్పారన్నారని సమతా సైనిక్ దల్ రాష్ట్ర అధ్యక్షులు పాలేటి మహేష్ అన్నారు.శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చాక వెనుకబడిన వర్గాలకు అమలు చేస్తున్న 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిందన్నారు. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీలు వైకాపా ప్రభుత్వానికి తగిన రీతిలో బుద్ధి చెప్పారన్నారు. ఎన్నికల్లో అయోధ్య రామిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి,విజయసాయిరెడ్డి కోట్లాది రూపాయలు వారి సొంత వాహనాల్లో ఐప్యాక్ టీం ద్వారా ఆయా నియోజకవర్గాలకు పంపిణీ చేశారన్నారు. దీనిపై సిబిఐ ఈడి విచారణ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో జరిగిన అక్రమ మైనింగ్‌కి బాధ్యులైన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి సురేంద్రబాబు భాజపా అధికారంలోకి వస్తే దేశ భవిష్యత్తు ఏమవుతుందో అని ఆందోళన చెందాల్సిన అవసరంలేదని ఎన్డీఏలో చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. వెనుకబడిన వర్గాలకు హాని కలిగించే ఎటువంటి చట్టాన్ని ఆయన ఆమోదించరని అన్నారు. ఎందుకు ఓటమిపాలయ్యారు జగన్మోహన్ రెడ్డి ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు.

ఎన్డీఏ కన్వీనర్‌గా మోదీ ఎన్నికపై సంబరాలు

విశాలాంధ్ర-గంపలగూడెం: కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం నరేంద్ర మోడీని కన్వీనర్ గా ఎన్నికైన సందర్భంగా కోటమి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. నియోజకవర్గ కో కన్వీనర్ అన్నవరపు. క్రాంతి కుమార్ అధ్వర్యంలో గంపలగూడెం గ్రామంలో గాంధీ సెంటర్ లో టపాసులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు, ఈ కార్యక్రమానికి జిల్లా బిసి మోర్చ కార్యదర్శి కే .నాగ గోపాల కృష్ణ, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యాక్షురాలు వనమా. సుజాత ,మండల ఉపాధ్యక్షుడు నేరళ్ళ. యుగంధర్ , పట్టణ అధ్యక్షులు కోడుమూరు. సూర్య ప్రకాష్ , కిసాన్ మోర్చా కార్యదర్శి పాపోల. నర్సింహారావు, బిజెపి గౌరవాధ్యక్షులు డి.వి. రామారావు , వనమా. సత్య వాణి, వనమా. పద్మావతి ,చిట్టేల హనుమంతరావు,వై క్రాంతి కుమార్ ,నేరళ్ళ. నర్సింహారావు,తెలుగు దేశం పార్టీ నాయకులు లోఖిశెట్టి. రామకృష్ణ,జనసేన నాయకులు హరిష్, అలేఖ్య, సత్యనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీప్యాట్లకు కట్టుదిట్టమైన భద్రత

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణలో ఉపయోగించిన ఈవీఎం, వీవీప్యాట్లను కట్టుదిట్టమైన భద్రతతో గోదాములో భద్రప రిచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.డిల్లీరావు వెల్లడించారు.జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయినందున గొల్లపూడిలోని గోదాములో ఈవీఎం, వీవీప్యాట్లను భద్రపరిచి సీల్ వేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ డిల్లీరావు.. అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఎన్నికల ఇతర సామగ్రిని భద్రపరిచే కలెక్టరేట్‌లోని గోదామును పరిశీలించి దానికి కూడా సీల్ వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ ఈసీఐ, సీఈవో మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్లు, ఇతర ఎన్నికల సామగ్రిని భద్రపరిచినట్లు తెలిపారు. ఎన్నికల్లో ఉపయోగించిన ఈవీఎం, వీవీప్యాట్లను గొల్లపూడిలోని గోదాములో భద్రపరిచినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఉపయోగించిన స్టాట్యుటరీ కవర్స్, ఫారాలు, రిజిస్టర్లు వంటి ఇతర ఎన్నికల సామగ్రిని జిల్లా కలెక్టరేట్‌లోని ప్రత్యేక గోదాములో సురక్షితంగా భద్రపరిచి నట్లు కలెక్టర్ డిల్లీరావు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో వి.శ్రీనివాసరావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ఎం.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌కు ఏపీఎన్జీఓ నేతల సన్మానం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నూతనంగా ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీగా బాధ్యతలు స్వీకరించిన నీర బ్బ కుమార్ ప్రసాద్‌ను ఏపీ ఎన్జీఓ నేతలు సన్మానించారు. శుక్రవారం ఆయన కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువ, పుష్ప గుచ్ఛాన్ని అందించారు. ఏపీఎన్జీజీవోస్ రాష్ట్ర అధ్యక్షులు కే.వి. శివారెడ్డి, ఏపీఎన్జీజీవో స్ ప్రధాన కార్యదర్శి సిహెచ్. పురుషోత్తం నాయుడు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె .జగదీశ్వరరావు, పబ్లిసిటీ సెక్రటరీ జానకి, ట్రెజరర్ ఏ.రంగారావు, రాష్ట్ర కార్యదర్శులు వి.సుబ్బారెడ్డి, రంజిత్ నాయుడు, బి. శివప్రసాద్, క్యాపిటల్ సిటీ అధ్యక్షుడు సిహెచ్.నాగభూషణం, కాపిటల్ సిటీ అమరావతి కార్యదర్శి పి. సూర్యనారాయణ రెడ్డి, క్యాపిటల్ సిటీ ఉపాధ్యక్షుడు ఏపీఎస్. నాయుడు కలసిన వారిలో ఉన్నారు.

హేమచంద్రారెడ్డి అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా ఉన్న ప్రొఫెసర్ హేమచంద్ర రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం విజయవాడ హనుమాన్ పేటలోని "ట్రైబల్ ప్రజా సమైక్య"రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు అక్కులప్ప నాయక్, రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప, రాష్ట్ర కార్యదర్శి విష్ణు నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కొన్ని ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రైవేటు యూనివర్సిటీలుగా మార్చి కొన్ని కోట్ల రూపాయలను అక్రమ మార్గంలో తీసుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షల మంది ఎంసెట్ విద్యార్థులు పరీక్షలు రాస్తే పరీక్ష ఫలితాలను విడుదల చేయకుండా విద్యార్థులు పక్క రాష్ట్రంలో పోయి కళాశాలలో చేరే విధంగా పక్కా ప్రణాళిక తీసుకుని ప్రైవేటు కళాశాలల నుండి లక్షల రూపాయలు కమీషనుల రూపంలో పొందుతూ %చీూాజ% పర్యటనల పేరుతో ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ రామ్మోహన్ రావు స్టార్ హెూటల్ లో బస చేస్తూ మండలి యొక్క నిధులను లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. అదేవిధంగా ఇంటర్ షిప్ పేరుతో డొల్ల కంపెనీలతో %మీూఖ% చేసుకొని కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడం జరిగింది. ఉన్నత విద్యా మండలిలో %ఙూా% కార్యకర్తలను ఉద్యోగులుగా నియమించుకోవడం సిగ్గుచేటు రాష్ట్రంలో అనేకమంది ప్రొఫెసర్లను వేధింపులకు గురి చేశారు. అదేవిధంగా అవినీతి ఆరోపణలు ఉన్న వారిని తనకు అనుకూలంగా ఉన్న వారిని నిబంధనలకు విరుద్ధంగా విశ్వవిద్యాలయాల్లో ఉపకులపతులుగా నియమించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఐదేళ్ల కాలంలో దాదాపుగా 150 కోట్ల మేర అవినీతి అక్రమాలకు పాల్పడిన ప్రొఫెసర్ హేమచంద్ర రెడ్డి పై మరియు ఇతర అధికారుల మీద చట్టపరమైన విచారణ చేపట్టి, వారి పైన క్రిమినల్ కేసులను నమోదు చేసి, ఉన్నత విద్యా మండలిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు రామ్ రాజ్, వెంకటేష్, దివాకర్, ఈశ్వరయ్య, రఘునథ్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

సీఎస్‌ను కలిసిన కలెక్టర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్య దర్శిగా బాధ్యతలు స్వీకరించిన నీరబ్ కుమార్ ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఏసీపీ

విశాలాంధ్ర-నందిగామ: ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను వారి కార్యాలయంలో శుక్రవారం ఏసిపి డాక్టర్ బి.రవి కిరణ్, సీఐ జే.ఆర్.కె హనీష్, రూరల్ సీఐ చంద్రశేఖర్, నందిగామ టౌన్ ఎస్ఐ దుర్గా మహేశ్వరరావు, వీరులపాడు మండల ఎస్ఐ మహాలక్ష్మి, కంచికచర్ల ఎస్సై సుబ్రహ్మణ్యం, చందర్లపాడు మండల ఎస్ఐ ధర్మరాజు బొకే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-గంపలగూడెం: పెనుగొలను శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం చివరి రోజు ఘనంగా నిర్వహించారు. ప్రతి రోజు నేర్పించిన వాటిలో గెలుపొం దిన విద్యార్థులకు మరియు ప్రతి రోజు శిబిరానికి వచ్చిన విద్యార్థులకు గ్రంథాలయ సంస్థ తరపున మెరిట్ సర్టిఫికెట్లు, బహుమతి అలాగే షిరిడీ సాయిబాబా సేవ కమిటీ సభ్యులు తరుపున జ్ఞాపికలు అందజేశారు. విశ్రాంత ఎం.ఈ.ఓ వి .శేషి రెడ్డి, షిరిడీ సాయిబాబా సేవా కమిటీ సభ్యు లు వి.నారాయణ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ .వెంకట నర సింహరావు, టీ.నాగరాజు, గ్రంథాలయ నిర్వాహకురాలు జె.శ్రీలత పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానానికి విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం వాస్తవ్యులు యలవర్తి శ్రీనివాసరావు శ్రీ అమ్మవారి అన్న దాన పథకానికి రూ.1,58,712 ఆల య కార్య నిర్వహణ అధికారి మరియు డిప్యూటీ కలెక్టర్ రమేష్ నాయుడుకు శుక్రవారం అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులతో ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

శ్రీతిరుపతమ్మకు బంగారు పులిగోరు బహుకరణ

విశాలాలాంధ్ర-పెనుగంచిప్రోలు : శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కి ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం గ్రామ వాస్తవ్యులు చుండు రాంబాబు, వెంకాయమ్మ దంపతులు 42 గ్రాములు సుమారు మూడు లక్షల రూపాయలు విలువచేసే ముత్యాలతో కూడిన బంగారు పులిగోరును శుక్రవారం ఆలయ అధికారులకు విరాళంగా అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం అమ్మవారి స్వామివారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

తాగు నీటి కోసం జనం ఇక్కట్లు

ఖాళీ బిందెలతో సీపీఐ వినూత్న నిరసన

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ మొగల్రాజపురం, సున్నపు బట్టీల సెంటర్, దాసరి రమణ నగర్, ఇందిరానగర్, చర్చ్ రోడ్డు ప్రాంతవాసులు తాగు నీరు లేక జనం కన్నీరు పెడుతున్నారు.గత నెల 30వతేదీన కలుషిత నీరు తాగి మృతి చెందిన కుటుంబాలను, అలాగే మరి కొంత మంది అనారోగ్యానికి గురైన వారిని జల్లి విల్సన్ పరామర్శించారు. సమీప ప్రాంతవాసులు రెండు నెలల నుంచి తాగడానికి నీరు లేక అల్లాడుతున్నామని స్థానికులు అయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో జల్లి విల్సన్ సూచన మేరకు సీపీఐ నేతలు ఆందోళన బాటపట్టారు. శుక్రవారం పటమట సర్కిల్ -3 కార్యాలయం వద్ద ఖాళీ బిందెలతో సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు అప్పురబోతు రాము ఆధ్వర్యంలో నేతలు, స్థానిక మహిళలతో కలిసి ఖాళీ బిందెలతో వినూత్న నిరసన చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మంచి నీటి సరఫరాల లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. అధికారులు మాత్రం రెండు నెలల నుంచి సమస్యను పరిష్కరించలేకపోయారని విమర్శించారు. కలుషిత మంచినీటి సరఫరా పట్ల అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. నీటి మీటర్లు బిగించి ప్రతి నీటిబొట్టుకు ప్రజల నుంచి ముక్కుపిండీ నీటీ చార్జీలు వసూలు చేస్తున్నారని అన్నారు. కానీ సురక్షితమైన కృష్ణాజిల్లాలు అందించడంలో అధికారులు వైఫల్యం చెందారని ఆరోపించారు. ఆ ప్రాంతాల్లో రెండు నెలలుగా తాగు నీరు లేక జనాలు అల్లాడుతున్నారని తెలిపారు. పంపింగ్ మోటర్ సరిగా లేని కారణంగా నీటి సరఫరా చేయలేకపోతున్నామని అధికారులు చెప్పడం సిగ్గుచేటన్నారు. ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసిన నీరు చాలక ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సరఫరా చేసిన నీరు కూడా కలుషితమైన ప్రాణాలు పోవాల్సిన పరిస్థితి వస్తాయని చెప్పారు. వెంటనే అధికారులు స్పందించి సమస్య పరిష్కారించాలని కోరారు. లేని పక్షంలో ఈ సమస్య పై సీపీఐ పెద్ద ఎత్తున పోరాటబాట పటాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి పూసర్ల లక్ష్మణ, మహిళా సమైక్య నాయకురాలు బి.శాంత, పూసర్ల పాప, కాంతమ్మ, సింహాచలం, కుమారి, విజయ కుమారి, నూకరాజు, కాళ్ళ శ్రీనివాస్, కే.సింహా చలం, కాళ్ళ అప్పలరాజు, కే.దుర్గాభవానీ, పీ.వెంకట లక్ష్మీ, కే.రాణి, మౌనిక, కోటేశ్వరమ్మ, దుర్గా భవానీ, బద్దా మాణిక్యం, స్థానిక మహిళాలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, AMMAJI DUDALA (Old name) W/o. Nandyala Srinivasa Rao, resident of D.No.57-12-11, Flat -D5, Vignesh Towers, 4th Floor, New Postal Colony, Patamata, Vijayawada-520010 AP. I have changed to my name as **NANDYALA AMMAJILATHA** (New Name) Hereafter my name is known as **NANDYALA AMMAJILATHA**

పాస్‌పోర్ట్ పోయినది

డో.నెం. 3-334, 2వ లైను, విజయలక్ష్మీపురం, బాపట్ల, సాయి బాబా టెంపుల్ దగ్గర, గుంటూరుజిల్లా నివాసి కొమరవోలు అథర్వన్ సమీర్, S/o. కొమరవోలు సత్య ప్రసాద్. అను నేను నా యొక్క ఒరిజినల్ పాస్ పోర్ట్ నెం. T4190086, ఫైల్ నెం. VJ02C5048853719ను వీటితో పాటు డూప్లికేట్ పాన్‌కార్డ్, ఆధార్‌కార్డ్ ది. 20-05-2024న బాపట్ల బస్టాండ్ నుండి విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో దిగాను. ఈ ట్రావెలింగ్‌లో పైవి పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో లేదా ఫోన్ 9182953938 కి తెలియపరచగలరు.

బహిరంగ ప్రకటన

నా పేరు లలిత్ జైన్, తండ్రి దేవిచంద్, ఆర్/ఓ. బ్రాహ్మణవీధి, వన్‌టౌన్, విజయవాడలో నివాసం ఉంటున్న నేను యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

నా తాలూకు ఆస్తి, ఇబ్రహీంపట్నం సబ్ రిజిష్టరు కార్యాలయంలో ది.17-12-2005 తారీఖున రిజిష్టరు కాబడిన డాక్యుమెంట్ నెం. 6591/2005 ఒరిజినల్ డాక్యుమెంట్, సంతకం చేసిన ఖాళీ స్టాంపు పేపర్లు, ఖాళీ ప్రామిసరీ నోట్లు మరియు కెనరాబ్యాంకు ఖాళీ చెక్కులు, ది. 29-05-2024వ తేదీన ఉదయం గం॥ 11.00ల సమయంలో విజయవాడలో గల కాళేశ్వర మార్కెట్ వద్ద సదరు డాక్యుమెంట్లను హోండాయాక్టివా బండిలో పెట్టి వెళ్ళగా పై డాక్యుమెంట్లు పోయినవి.

సదరు పై డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల క్రింది అడ్రస్సుకు తిరిగి ఇవ్వవలసినదిగా కోరడమైనది. సదరు పై డాక్యుమెంట్లు ఎవరైనా ఉద్దేశపూర్వకంగా దుర్వినియోగవరచిన యెడల వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొనబడును. మరియు వారు చేయు క్లయిములు చెల్లనేరవని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

లలిత్ జైన్, తండ్రి దేవిచంద్, ఆర్/ఓ. బ్రాహ్మణవీధి, విజయవాడ - 520001. సెల్ : 9394724061

ది స్వర్ణ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
(G.No.3054)
ప్రధాన కార్యాలయము, స్వర్ణలోక్ కాంప్లెక్స్, గవర్నరుపేట, విజయవాడ-2. ఫోన్:2572741

మహాజనసభ (2024-2025సం॥) మీటింగ్ నోటీసు

ది స్వర్ణ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, నెం.3054, విజయవాడ యొక్క 2024-2025 సం॥పు మహాజనసభ ది.30-06-2024 ఆదివారం ఉదయం 10.30ని॥లకు M-హోటల్, రింగ్‌రోడ్, విజయవాడ నందు ఏర్పాటు చేయడమైనది. కావున బ్యాంక్ 'A' తరగతి సభ్యులు అందరూ సమావేశమునకు హాజరు కావలసిందిగా కోరడమైనది.
(పాలకవర్గ అనుమతితో)

విజయవాడ 7-06-2024 — Sd/- చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

క్లిక్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లిమిటెడ్ (క్లిక్స్)
నమోదిత కార్యాలయం: అగర్వాల్ కార్పొరేట్ టవర్, ప్లాట్ నెం. 23, 5వ అంతస్తు, గోవింద్ లాల్ సిక్కా మార్గ్, రాజేంద్ర ప్లేస్, న్యూఢిల్లీ-110008

స్వాధీనత ప్రకటన (అనుబంధం-4) నిబంధన 8(1)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద కంపెనీల చట్టం 1956 కింద బ్యాంకింగ్ యేతర ఫైనాన్షియల్ కంపెనీగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సక్రమంగా నమోదు చేయబడిన, అగర్వాల్ కార్పొరేట్ టవర్, ప్లాట్ నెం. 23, 5వ అంతస్తు, గోవింద్ లాల్ సిక్కా మార్గ్, రాజేంద్ర ప్లేస్, న్యూఢిల్లీ- 110008 నందు నమోదిత కార్యాలయం కలిగియున్న క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ("క్లిక్స్") యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) (ఇకపై "సర్ఫేసి చట్టం, 2002"గా చదువబడును) నిబంధన3 కింద చదువుకునే చట్టంలోని సెక్షన్ 13(2) కింద సంక్రమించిన అధికారాలను ఉపయోగించి నోటీసులో ప్రస్తావించబడిన బకాయి మొత్తం ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ఈ కింది రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేయ డమైనది. రుణగ్రహీత/హామీదారు(లు) బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న నిబంధనలు, నిబంధన 8 తో చదివే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని ఈ కింది పేర్కొన్న తేదీన దిగువ సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందమైనా మొత్తం బకాయిలు, దానిపై వడ్డీ మరియు ఇతర చార్జీలకు గాను "క్లిక్స్" వారికి లోబడి ఉండునని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది. హామీగాపెట్టిన ఆస్తులను విడిపించుకునేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు & చిరునామా: 1. ఐదిగి హరి కృష్ణ తండ్రి వీర్రయ్య ఐదిగి, డి.నం.65-3-7, టెంపుల్ స్ట్రీట్, దర్శిపేట-1, ఎన్.టి.ఆర్. సర్కిల్ పక్కన, పటమట సెంటర్ విజయవాడ,కృష్ణా జిల్లా, 520010, మరియు సాయి మణికంఠ డ్రై ఫ్రూట్స్ షాప్ డి.నం. 65-3-7, టెంపుల్ స్ట్రీట్, దర్శి పేట-1, ఎన్.టి.ఆర్ సర్కిల్ పక్కన, పటమట సెంటర్ విజయవాడ, కృష్ణాజిల్లా-520010 నందు కూడా. 2. ఐదిగి నాగలక్ష్మి భర్త ఐదిగి హరికృష్ణ డి.నెం. 65-3-7, టెంపుల్ స్ట్రీట్, దర్శిపేట-1, ఎన్.టి.ఆర్. సర్కిల్ పక్కన, పటమట సెంటర్ విజయవాడ, కృష్ణాజిల్లా-520010.

డిమాండ్ నోటీసు తేదీ: 14-మార్చి-2024, స్వాధీనత తేదీ: 05.06.2024.
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: 12-మార్చి-2024 నాటికి రూ.34,23,527.28/- (ముప్పైనాలుగు లక్షల ఇరవైమూడు వేల ఐదువందల ఇరవైఏడు రూపాయల ఇరవై ఎనిమిది పైసలు మాత్రమే)

ఆస్తి వివరాలు: ఎన్.టి.ఆర్. జిల్లా పటమట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, పటమట, గంగానమ్మ గుడివీధి, పటమట ఆర్.ఎస్.నం.81, మున్సిపల్ వార్డ్ నం.12, పాత అసెస్‌మెంట్ నం.33038, తదుపరి అసెస్‌మెంట్ నం.253978, ప్రస్తుత అసెస్‌మెంట్ నం.1073126610, డోర్ నం.65-3-7 ఆధారంగా ఉన్న 48.65 చదరపు గజాలు లేదా 40.677 చదరపు మీటర్ల స్థలంతో కూడిన గ్రౌండ్, మొదటి అంతస్తులు గల ఆర్.సి.సి. నివాసిత భవనం యావత్తు. హద్దులు: తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డుగా పిలిచే గంగానమ్మవీధి, దక్షిణం: మెట్లు, పడమర: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, ఉత్తరం: ఐదిగి వెంకటేశ్వరరావు ఆస్తి. ఈ నాలుగు సరిహద్దుల పరిధిలో 221 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా గల గ్రౌండ్ ఫ్లోర్,221 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా గల మొదటి అంతస్తు నివాసిత ఆర్‌సిసి భవనం యావత్తు. ఎన్.టి.ఆర్. జిల్లా పటమట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విజయవాడ, పటమట, గంగానమ్మ గుడివీధి, పటమట ఆర్.ఎస్.నం.81, మున్సిపల్ వార్డ్ నం.12, పాత అసెస్‌మెంట్ నం.33038, తదుపరి అసెస్‌మెంట్ నం.253978, ప్రస్తుత అసెస్‌మెంట్ నం.1073126610, డోర్ నం.65-3-7 ఆధారంగా ఆర్.సి.సి. నివాసిత భవన నిర్మాణంతో కూడిన 20 చదరపు గజాల విస్తీర్ణం. హద్దులు: తూర్పు: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డుగా పిలిచే గంగానమ్మవీధి, దక్షిణం:మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, పడమర: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు, ఉత్తరం: మెట్లు. ఈ నాలుగు సరిహద్దుల పరిధిలో 81 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్, 81 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా మొదటి అంతస్తు ఆర్.సి.సి. పైకప్పు భవనంతో కూడిన 20 చదరపు గజాలు లేదా 16.722 చదరపు మీటర్ల స్థలం. 1,2 అంశాలు కలిపి అన్ని అనుభవ హక్కులతో మొత్తం 68.65 చదరపు గజాలు లేదా 57.400 చదరపు మీటర్ల స్థలం.

ప్రదేశము: విజయవాడ, తేదీ: 05.06.2024, అధీకృత అధికారి, క్లిక్స్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్

అప్పీలు నోటీసు

గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయ స్థానం, అమరావతి
అప్పీలు నం. 2068/1999

ఇరువురి మధ్య :
గరికపాటి భగవంచం - అప్పలెంట్/వాది
మరియు
జె. వేంకటేశ్వర రావు మరియు 31 ఇతరులు - రెస్పాండెట్లు/ ప్రతివాదులు

పై అప్పీలు లోని ఈ క్రింది 25 నుండి 31వ ప్రతివాదులకు తాఖీదులు అందచేయుట కొరకు:
25. కె. నరసింహా రావు
26. కె. వేంకటేశ్వర రావు (స్వామి), (దివంగత కె. లక్ష్మి (ప్ర.వా. నం.6) గారి) కుమారులు, అంబారుపేట గ్రామము, నందిగామ మండలము.
27. యస్. బ్రమ్మయ్య (భర్త)
28. కె. పద్మావతి భర్త బాబు. (కుమార్తె). దివంగత యస్. హనుమాయమ్మ (ప్ర.వా.సం.7 గారి వారసులు) అంబారుపేట గ్రామము, నందిగామ మండలము, యన్.టి.ఆర్ జిల్లా,
29. యస్. సీతారావమ్మ, భర్త దివంగత యస్. లక్ష్మి నర్సయ్య (ప్ర.వా.సం.10), అంబారుపేట గ్రామము, నందిగామ మండలము, యన్.టి.ఆర్ జిల్లా.
30. టి. అప్పారావు తండ్రి లేటు టి. శివరామయ్య
31. టి. శ్రీనివాస రావు @ శ్రీను తండ్రి లేటు టి. శివరామయ్య, ఇరువురిది ఐతవరం గ్రామము, నందిగామ మండలము. యన్.టి.ఆర్ జిల్లా.
గార్లకు తెలియచేయునది ఏమనగా:

పై అప్పీలులో వాది గరికపాటి భగవంతం గారు గౌరవనీయ ఆ.ప్ర. ఉన్నత న్యాయస్థానంలో 1 నుండి 24వ ప్రతివాదుల పై అప్పీలు/పునఃపరిశీలన దాఖలు చేసియున్నారు. ఆ అప్పీలు విచారణలో ఉండగా, అందలి ప్రతివాదులు నం.- 6,7,10,11,13 మరణించగా, గౌరవనీయ ఆ.ప్ర. ఉన్నత న్యాయస్థానము వారి ఉత్తర్వుల మేర వారి వారసులను పై అప్పీలులో 25 నుండి 31వ ప్రతివాదులుగా చేర్చి, రిజిష్టరు తపాలలో తాఖీదులు పంపగా, కొందరికి ముట్టుట, కొందరు నిరాకరించుట, చిరునామా మార్పు వలన వారు న్యాయస్థానమునకు రాని కారణముచేత, గౌరవనీయ ఆ.ప్ర. ఉన్నత న్యాయస్థానమువారు ఈ ప్రకటన ద్వారా సదరు ప్రతివాదులకు తాఖీదులు పంపుటకు ఉత్తర్వులు ఇచ్చిన దరిమిలా ఈ ప్రకటన ద్వారా నోటీసులు జారీ మరియు అప్పీలు విచారణ తేది 20-06-2024 అని తెలియపరచుచున్నాము. కనుక ఆ తేదీన కాని ముందుగా కాని సదరు పై 25 నుండి 31వ ప్రతివాదులు స్వయంగా కాని వారి వారి ప్రతినిధుల ద్వారా కాని జవాబులతో గౌరవనీయ న్యాయస్థానం ముందర హాజరు కావలెనియు, లేనియెడల అప్పీలు ఏకపక్షంగా విచారణ జరిపి తీర్పు ఇవ్వగలరని తెలియచేయుచున్నాము.
(గౌరవనీయ ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత న్యాయ స్థానం, అమరావతి వారి ఉత్తర్వుల మేరకు)

జె. సి.హెచ్. వై.నరసింహం, న్యాయవాది, సెల్ : 91-9247465599